క్లుప్తంగా

పొదుపుతో కుటుంబాల అభివృద్ధి



మహిళలకు అవగాహన కల్పిస్తున్న సంతోష్

ఇచ్చోడ: మహిళలు పొదుపు దిశగా అడుగులు వేయడంతోనే కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తాయని ఆర్థిక అక్షరాస్యత ఆర్బీఐ కౌన్సిలర్ వర్ని సంతోష్ పేర్కొన్నారు. మండలంలోని గేర్జం, చించోలి, నర్సాపూర్, గ్రామాల్లో మహిళలకు మంగళవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. బ్యాంకులు అందిస్తున్న సేవలు మహిళలు వినియోగించుకోవాలని కోరారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచితులు ఫోన్ చేసి వివరాలు అడిగితే చెప్పవద్దని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, అరవింద్, ఐకేపీ సీసీ జ్ఞానేశ్వర్, వసంత్‌రావు, ఎస్బీఐ సీఎస్పీ సాగర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కపాస్ కిసాన్ యాప్ అవగాహన సదస్సు బహిష్కరణ



ఏవో సాద్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏవో ఎండీ సాద్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కపాస్ కిసాన్ యాప్ అవగాహన సదస్సును రైతులు బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కపాస్ కిసాన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలంటే స్మార్ట్‌ఫోన్ అవసరమన్నారు. మండలంలో 80 శాతం గిరిజనులు, బలహీన వర్గాల రైతులు చాలామంది నిరక్షరాసులే ఉన్నారని తెలిపారు. ఈ యాప్ ద్వారా సీసీఐకి పత్తి అమ్ముకోవాలంటే రైతులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. సీసీఐ పాత పద్ధతిలో కొనుగోళ్లు చేయాలని ఏవోకు వినతిపత్రం అందజేశారు. రైతులు చంద్రశేఖర్, గోవింద్, మల్లేశ్, శ్రీనివాస్, శేఖర్, విఠల్, రవి, గంగయ్య, తరుణ్, ప్రభాకర్, సురేశ్, హరికృష్ణ, ధనుంజయ్ ఉన్నారు.

పరశురాం మృతి తీరని లోటు

నేరడిగొండ: మండలంలోని వాగ్దారి గ్రామానికి చెందిన పాత్రికేయుడు జాదవ్ రామారావు తమ్ముడు పరశురాం ఇటీవల మృతిచెందాడు. వారి నివాసంలో మంగళవారం నిర్వహించిన పరశురాం పెద్దకర్మ కార్యక్రమానికి ఆయనతోపాటు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ వేర్వేరుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పరశురాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి తీరని లోటన్నారు. మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, రవీందర్ రెడ్డి, దేవేందర్‌రెడ్డి, ప్రతాప్, నారాయణరెడ్డి, బొందిడి మాజీ సర్పంచ్ ఆడే జనార్దన్ నాయక్, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రూప్లా, నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, రాథోడ్ సుభాష్, ఎండీ సద్దాం ఉన్నారు.

మహంకాళి ఆలయంలో పూజలు



దర్శించుకుంటున్న మాజీ మంత్రి దంపతులు

ఆదిలాబాద్‌టౌన్: మహారాష్ట్రలోని చంద్రపూర్ మహంకాళి ఆలయంలో మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న మంగళవారం పూజలు నిర్వహించారు. ఆయన సతీమణితో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండి జిల్లా రైతులు సుఖశాంతులతో ఉండాలని వేడుకున్నారు.

నేడు ఎన్నికల సన్నాహక సమావేశం

ఇచ్చోడ: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు రమేశ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యఅతిథులుగా ఎంపీ గోడం నగేశ్, పార్టీ జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానందం హాజరవుతారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 1 గంటకు జరిగే సమావేశానికి బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, జిల్లా పదాధికారులు, మండల కార్యవర్గ సభ్యులు రావాలని సూచించారు.

నేడు విద్యుత్ అంతరాయం

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల 33కేవీ ఫీడర్ మరమ్మతు కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.



సిరికొండ: నివాళులర్పిస్తున్న ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యురాలు నీలాదేవి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్



ఆదిలాబాద్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో..



ఇచ్చోడ: భీం విగ్రహానికి నివాళులర్పిస్తూ..



నివాళులర్పిస్తున్న కంది శ్రీనివాస రెడ్డి, నేతలు



జిల్లాకేంద్రంలోని భీం విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, సంఘాల నేతలు



ఇంద్రవెల్లి: నివాళులర్పిస్తున్న ఆదివాసీలు



తలమడుగులో..



ఉట్నూర్‌రూరల్: ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో..



నివాళులర్పిస్తున్న కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఆదివాసీ సంఘాల నేతలు



తాంసి మండలం అంబుగాంలో..



నివాళులర్పిస్తున్న చింతలసాంగ్వీ గ్రామస్తులు



బోథ్: నాయకులు నివాళులర్పిస్తూ..

ఘనంగా కుమురం భీం వర్ధంతి

ఆదిలాబాద్‌రూరల్/నేరడిగొండ/సిరికొండ/ఇంద్రవెల్లి/బజార్‌హత్నూర్/ఇచ్చోడ/ఆదిలాబాద్‌టౌన్/ఉట్నూర్‌రూరల్/తలమడుగు/తాంసి/బోథ్: జిల్లావ్యాప్తంగా కుమురం భీం వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీలు, ఉపాధ్యాయ సంఘాలు, కాంగ్రెస్, సీపీఐ, బీజేపీ, బీఆర్‌ఎస్, విద్యాసంస్థలు ఆధ్వర్యంలో, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో భీం విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జల్, జంగల్, జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం పోరాడి అసువులు బాసిన వీరుడు కుమురం భీం అని వక్తలు కొనియాడారు. సిరికొండ మండలం రాయిగూడలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలదేవి.. భీం విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన భీం అని కొనియాడారు. నేరడిగొండలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తన నివాసంలో భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భీం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆదిలాబాద్ నియోజవకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి జిల్లా కేంద్రంలోని కుమురం భీం చౌక్, ఆర్టీసీ బస్టాండ్ ఎదుట గల భీం విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆదివాసీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

డ్రెయినేజీలో పూడిక తొలగింపు



పూడిక తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

జైనథ్: మండల కేంద్రంలోని ఐదవ వార్డులో డ్రెయినేజీలో పూడిక నిండి మురుగు రోడ్డుపై చేరుతోంది. దుర్వాసనతో కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులపై 'పేరుకుపోయిన పూడిక' శీర్షికన మంగళవారం సాక్షిలో ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. సిబ్బందితో డ్రెయినేజీల్లో పూడిక తొలగింపజేశారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన 'సాక్షి'కి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

కరాటే మాస్టర్లకు సన్మానం



సన్మానిస్తున్న ప్రతినిధులు

ఆదిలాబాద్: ఇటీవల చెన్నై వేదికగా నిర్వహించిన గిన్నిస్ రికార్డు ఈవెంట్‌లో ప్రాతినిధ్యం వహించిన జిల్లాకు చెందిన కరాటే మాస్టర్లు మిట్టు దత్తు, జగన్నాథ రుషిలను బాలకేంద్రంలో మంగళవారం సన్మానించారు. బాల కేంద్రంలో ఉచితంగా చిన్నారులకు కరాటే, కర్రసాములో శిక్షణ కల్పిస్తున్నారు. ఈమేరకు బాలకేంద్రం చిన్నారుల తల్లిదండ్రుల సంఘం ప్రతినిధులు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సురేష్, రాజు, లక్ష్మణ్, రుచిత, అనుష, నిఖిత తదితరులు పాల్గొన్నారు.

గెలిచే సత్తా ఉన్నవారికే సీట్ల కేటాయింపు

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి

కైలాస్‌నగర్: స్థానిక ఎన్నికల్లో గెలిచే సత్తా ఉన్న అభ్యర్థులకే టికెట్లు కేటాయిస్తామని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో సాత్నాల, ఆదిలాబాద్ రూరల్, మావల మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. విడివిడిగా ఆయా నేతలతో సమావేశమైన ఆయన పోటీకి ఆసక్తి చూపుతున్న ఆశావహులు, ఆయా ప్రాంతాల్లో వారికున్న బలబలాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యధిక జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ప్రతీ జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానం నుంచి ముగ్గురు ఆశావాహుల పేర్లను పరిగణనలోకి తీసుకుని అధిష్టానం సూచనలతో తుది జాబితా ఖరారు చేస్తామన్నారు. కాగా, బీఆర్‌ఎస్‌కు చెందిన గిమ్మ మాజీ ఎంపీటీసీ రమేశ్‌యాదవ్, గిమ్మ, జందాపూర్ గ్రామాలకు చెందిన పలువురు గ్రామస్తులు కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కంది శ్రీనివాసరెడ్డి

పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

తలమడుగు: స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని మాజీ జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని అర్లీ, ఝరి, పల్లి (బి), పల్లి (కే) గ్రామాల కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ప్రతి కార్యకర్త అందుబాటులో ఉండి అభ్యర్థుల గెలుపునకు కృషిచేయాలన్నారు. నాయకులు బద్దం కిష్టారెడ్డి, ప్రకాశ్‌రావు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

29 జీపీలు..15 మంది ఎఫ్‌ఏలు

- ఉపాధి పథకంలో వేధిస్తున్న కొరత
- కూలీల హాజరు నమోదుకు ఇబ్బందులు
- రెండు, మూడు జీపీలకూ ఒక ఎఫ్‌ఏ
- కొన్నిచోట్ల మేట్లతో నెట్టుకొస్తున్న వైనం



తలమడుగు మండలంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

తలమడుగు: జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ల కొరత వేధిస్తోంది. దీంతో కొన్నిగ్రామాల్లో పనుల నిర్వహణ, కూలీల హాజరుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒక్కో ఫీల్డ్ అసిస్టెంట్‌కు రెండు, మూడు పంచాయతీల్లో ఉపాధి పనులు పర్యవేక్షించాల్సి ఉంటుంది. దీంతో పనిభారం పెరుగుతోంది. కొన్నిచోట్ల కార్యదర్శులు, మేట్ల ద్వారా ఉపాధి పనులు నెట్టుకువస్తున్నారు. మండలంలో 29 పంచాయతీలకు 15 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు. 14 జీపీల్లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లతో కాలం వెళ్లదీస్తున్నారు. దీంతో గ్రామాల్లో చేపట్టి ఉపాధి కూలీలకు ఇబ్బందులు తప్పడం లేదు. దాదాపు 11,026 జాబ్‌కార్డులు ఉండగా 10 వేల మంది కూలీలు పనిచేస్తున్నారు.

కొరవడుతున్న పర్యవేక్షణ

14 గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు లేకపోవడంతో ఉపాధి పనిచేసే కూలీలు ఇబ్బంది పడుతున్నారు. ఏటా రూ.5 కోట్ల వరకు విలువ పనులు చేపడుతున్నారు. మూడు, నాలుగు చోట్ల ఒకే సమయంలో జరిగే పనులు, కూలీల హాజరుపై పర్యవేక్షణ కొరవడుతోంది. మండలంలో 2025–26 సంవత్సరానికి పనులు గుర్తింపు కోసం గ్రామసభ నిర్వహిస్తున్నారు. రైతులకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. అయితే, ఉపాధి పనుల పర్యవేక్షణ పక్కాగా ఉండాలంటే సిబ్బంది కొరత లేకుండా ఉండాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలి



ఒక ఫీల్డ్ అసిస్టెంట్ రెండు నుంచి మూడు గ్రామాల్లో జరిగే ఉపాధి పనుల పరిరక్షించాల్సి వస్తుంది. పని భారం పెరిగి ఒత్తిడికి లోనవుతున్నాం. నూతన పంచాయతీల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు నియమించాలి.

పకాష్, మండల ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం అధ్యక్షుడు

పని భారం పెరుగుతుంది



రెండు గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్నాం. పని భారం, ఒత్తిడి పెరుగుతుంది. విధులు నిర్వహించాలంటే ఇబ్బందిగా ఉంది. పనులు చేపడుతున్న రెండు నెలలుగా జీతాలు రావడం లేదు.

– నారాయణ, అర్లీ, ఫీల్డ్ అసిస్టెంట్

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

కొత్త పంచాయతీల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు లేక ఇబ్బందులు ఎదురవుతున్న మాట వాస్తవం. రెండు, మూడు పంచాయతీలు అప్పగించాం. ఇప్పటికే ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వారి ఆదేశాలు వస్తే చర్యలు తీసుకుంటాం.

– మేఘమాల, ఏపీవో

'ఎలక్షన్ కమిషన్‌తో బీజేపీ కుమ్మక్కు'

కైలాస్‌నగర్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ఎలక్షన్ కమిషన్‌తో కుమ్మక్కై, లక్షలాది కాంగ్రెస్ ఓట్లను తొలగించిందని ఆ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఓట్ చోరీ అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలనే ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు క్యాంపెయిన్ నిర్వహించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో బీజేపీ ఓట్ల చోరీపై సాత్నాల, ఆదిలాబాద్ రూరల్, మావల మండలాల నాయకులు, కార్యకర్తల నుంచి పెద్ద ఎత్తున పత్రాలపై సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్, మహారాష్ట్ర, హర్యానా, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో ఈ ఓట్ల చోరీ జరిగిందని, దీనిపై నిష్పక్షపాత విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పార్టీ అధిష్టానం సూచనలతో ఓట్ చోరీ సంతకాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సంతకాలు సేకరించిన ప్రతులను ప్రదర్శిస్తున్న కంది శ్రీనివాసరెడ్డి

స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తాం

ఆదిలాబాద్‌టౌన్: జిల్లాలో సీపీఐ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేస్తామని జిల్లా ప్రధాన కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీలు గెలిచి ప్రజలకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఏ సమస్య వచ్చినా ముందుండేది కమ్యూనిస్టు పార్టీలేనని తెలిపారు. సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పానాయకులు నళినిరెడ్డి, కుంటాల రాములు, రమేశ్, మేకల రవి, మహెబూబ్ ఖాన్, తబ్రేజ్ ఖాన్, గణేశ్, షేక్ పాషా, నర్సింగ్‌రావు, అరుణ్, పుష్ప, సురేష్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ముడుపు ప్రభాకర్‌రెడ్డి

వాల్మీకి మహర్షి జయంతి



నివాళులర్పిస్తున్న ముదిరాజ్‌లు

సిరికొండ: మండలంలోని సోన్‌పెల్లి గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ సంఘం సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గడ్డం కిసాన్, బుస్సెవాడ్ సంతోష్, బోయివాడ్ అమోల్, సోదర్‌వాడ్ పాండురాంగ్, నాందేవ్, అభీనాంద్ పాల్గొన్నారు.

గుంతలు పూడ్చివేత



పూడ్చివేస్తున్న రఫీక్

ఉట్నూర్‌రూరల్: మండలకేంద్రంలోని ఐబీ రోడ్డు అధ్వానంగా మారింది. వర్షాలకు గుంతలు ఏర్పడడంతో రాకపోకలు సాగించే ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోలేదు. ఉట్నూర్ ఐబీ కాలనీకి చెందిన రఫీక్ తనకున్న బ్లేడ్ ట్రాక్టర్‌తో రోడ్డు చదును చేసి గుంతలు పూడ్చివేశాడు.

ఒకరి అదృశ్యం

ఆదిలాబాద్‌టౌన్: పట్టణంలోని సంజయ్‌నగర్‌కు చెందిన రంగినేని హన్మాండ్లు అదృశ్యమైనట్లు టూటౌన్ సీఐ నాగరాజు తెలిపారు. వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో కిరాణాషాపు, ఫొటో స్టూడియో నిర్వహిస్తున్న ఈయన మంగళవారం ఉదయం ఇంటి నుంచి బయల్దేరి వెళ్లాడు. రాత్రి ఇంటికి చేరుకోకపోవడంతో కుటుంబీకులు వెతికిన ఆచూకీ దొరకలేదు. భార్య రోజ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

కనుగుట్ట గ్రామపెద్దలతో సమావేశం

బోథ్: మండలంలోని కనుగుట్ట గ్రామ పెద్దలతో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ సమావేశమయ్యారు. గ్రామ అభివృద్ధి విషయమై ప్రజలందరూ కలిసి స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవం చేసుకోవాలని నిర్ణయానికి వచ్చారు. యువకులు పాల్గొన్నారు.

బుద్ధుడు చూపిన మార్గంలో నడవాలి

ఇంద్రవెల్లి: బుద్ధుడు చూపిన మార్గంలో నడవాలని బౌద్ధ భిక్షువులు కమల్ దమ్మో, అరియా అన్నారు. మండలకేంద్రంలోని మిలింద్‌నగర్, సట్వాజీగూడ గ్రామాల్లో వర్షవాస్ ముగింపు వేడుకలను మంగళవారం నిర్వహించారు. మండలకేంద్రంలో బౌద్ధులతో శోభాయాత్ర చేపట్టారు. అనంతరం బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్‌కాంబ్లే జితేందర్, దళిత సంఘాల నాయకులు మారుతి, ఉత్తం, గౌతం, ఆనంద్‌రావ్, మనోజ్, కైలాస్ పాల్గొన్నారు.



శోభాయాత్రలో బుద్ధ భక్తులు

న్యాయశాఖ కార్యదర్శికి సన్మానం



పాపిరెడ్డిని సన్మానిస్తున్న విజయ్‌కుమార్, అరుణ్‌కుమార్

బోథ్: బోథ్ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ కుమ్మరి విజయ్‌కుమార్, ఏఐసీసీ విచార్ విభాగ్ తెలంగాణ కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ మంగళవారం రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి బి.పాపిరెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన బాధ్యతలు స్వీకరించిన పాపిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపి, శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జూనియర్ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు.